
2లో

## మీ విచారణలో నిష్పాక్షికత లేదు

PCW
తెలుగు దినపత్రిక
PCW News Broadcasting PVT Ltd

## నేడు కవిత బెయిల్ పిటిషన్ పై తీర్పు..


5లో

Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 01 సంచిక - 184 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 06 రూ - 03/- సోమవారం 01 జూలై 2024

# బీటీపీఎస్ అగ్ని ప్రమాదంపై డిప్యూటీ సీఎం సమీక్ష



**హైదరాబాద్,జూన్ 30 (పిసిడబ్ల్యూ న్యూస్):** భద్రాద్రి థర్మల్ పవర్ ప్రాజెక్టులో శనివారం సంభవించిన అగ్ని ప్రమాదంపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సమీక్ష నిర్వహించారు. మధిరలోని క్యాంపు కార్యాలయంలో జెన్కో థర్మల్ డైరెక్టర్లు, చీఫ్ ఇంజినీర్లతో ప్రమాదంపై ఆరా తీశారు.పిడుగుపాటు కారణంగా జరిగిన ప్రమాదంలో వాటిల్లిన నష్టంపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రమాదం తీవ్రత పెరుగకుండా కేవలం గంటలోనే మంటలను అదుపులోకి తీసుకువచ్చినట్లు డిప్యూటీ సీఎంకు అధికారులు వివరించారు. సమీపంలో ఉన్న హెవీ వాటర్ ప్లాంట్ మణుగూరు, పినపాక, అశ్వాపురంల నుంచి ఫైర్ ఇంజిన్లను రప్పించి మంటలను అదుపులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్లో జరిగిన అగ్ని ప్రమాదాన్ని తనిఖీ చేయడానికి సోమవారం భోపాల్ నుంచి బీహెచ్ఈఎల్ బృందం వస్తున్నట్లు పేర్కొన్నారు. నిపుణుల పరిశీలన అనంతరం నష్టానికి సంబంధించిన అంచనా వస్తుందని పేర్కొన్నారు. అయితే, ప్రమాదంపై సమగ్ర నివేదిక తయారు చేసి ఇవ్వాలని అధికారులకు భట్టి ఆదేశించారు. యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరణకు కావాల్సిన చర్యలు తీసుకోవాలని జెన్కో థర్మల్ డైరెక్టర్ లక్ష్మయ్య, చీఫ్ ఇంజినీర్ రత్నాకర్, బిచ్చన్నలను ఆదేశించారు.



# డీఎస్ లేని లోటు ఎవరూ తీర్చలేరు: సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్,జూన్ 30 (పిసిడబ్ల్యూ న్యూస్):** పీసీసీ మాజీ అధ్యక్షుడు ధర్మపురి శ్రీనివాస్ నిన్న కన్నుమూసిన సంగతి తెలిసిందే. 76 ఏళ్ల డీఎస్ నిన్న వేకువ జామున హైదరాబాదులో తుదిశ్వాస విడిచారు.నేడు సీఎం రేవంత్ రెడ్డి నిజామాబాద్ లో డీఎస్ భౌతికకాయానికి నివాళులు అర్పించారు. డీఎస్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. డీఎస్ తనయులు సంజయ్, ఎంపీ అర్వింద్ లతో మాట్లాడారు. అనంతరం రేవంత్ రెడ్డి మీడియాతో మాట్లాడారు.డీఎస్ లేని లోటును ఎవరూ తీర్చలేరని అన్నారు. డీఎస్ కాంగ్రెస్ పార్టీకి ఎన్నో రకాలుగా సేవలు అందించారని కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో డీఎస్ పాత్ర కీలకం అని పేర్కొన్నారు. డీఎస్ కుటుంబానికి తమ సహాయ సహకారాలు ఉంటాయని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

# టీమిండియాకు రూ. 125 కోట్ల ప్రైజ్మనీ..




**హైదరాబాద్,జూన్ 30 (పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రపంచ కప్పు గెలుచుకున్నందుకు టీమ్ ఇండియాకు రూ.125 కోట్ల ప్రైజ్ మనీని బీసీసీఐ సెక్రటరీ జే షా ప్రకటించారు. టీ20 ప్రపంచకప్ సిరీస్లో భారత జట్టు మంచి ప్రదర్శన చేసింది.ఆటగాళ్లు, కోచ్లు, మద్దతుదారులందరికీ బీసీసీఐ సెక్రటరీ జై షా అభినందనలు తెలిపారు. శనివారం సౌతాఫ్రికాతో జరిగిన టీ20 ప్రపంచకప్ ఫైనల్లో భారత జట్టు 7 పరుగుల తేడాతో విజయం సాధించింది.



# భారత్ జట్టుతో మాట్లాడిన ప్రధాని మోడీ

**హైదరాబాద్,జూన్ 30 (పిసిడబ్ల్యూ న్యూస్):** టీ20 వరల్డ్ కప్లో విజేతగా నిలిచిన భారత క్రికెట్ జట్టుకు ప్రధాని నరేంద్ర మోడీ ఫోన్ కాల్ చేశారు. జట్టు సభ్యులను ఆయన అభినందించారు.అద్భుత నాయకత్వం వహించిన రోహిత్శర్మను ప్రశంసించారు. అద్భుత ఇన్నింగ్స్ ఆడిన విరాట్ కోహ్లీని, చివరి ఓవర్లో కట్టుదిట్టంగా బౌలింగ్ చేయడంపై హార్దిక్ పాండ్యాను అభినందించారు. అద్భుత క్యాచ్తో ఆకట్టుకున్న సూర్యకుమార్ను మెచ్చుకున్నారు. జట్టుకు దోహదపడిన ద్రవిడ్కు మోడీ అభినందనలు తెలిపారు.

# నిరుద్యోగులను ఎన్నికల కోసం వాడుకున్న కాంగ్రెస్: హారీష్ రావు



**హైదరాబాద్,జూన్ 30 (పిసిడబ్ల్యూ న్యూస్):** నిరుద్యోగులను ఎన్నికల కోసం కాంగ్రెస్ వాడుకుందని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్రావు ఆరోపించారు. నిరుద్యోగుల డిమాండ్ల సాధన కోసం 5రోజులుగా గాంధీ ఆస్పత్రిలో నిరాహార దీక్ష చేస్తున్న ఓయూ నిరుద్యోగ జేఏసీ నేత మోతీలాల్ను హరీశ్ పరామర్శించారు.'ఎన్నికల ముందు ఇచ్చిన హామీల నుంచి కాంగ్రెస్ తప్పించుకుంటోంది. 2 లక్షల ఉద్యోగాల జాబ్ క్యాలెండర్ హామీ ఏమైంది? రేవంత్ రెడ్డి, కోదండరాం సమాధానం చెప్పాలని ఆయన అని డిమాండ్ చేశారు.

# పవన్ వ్యాఖ్యలపై బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు..

**హైదరాబాద్,జూన్ 30 (పిసిడబ్ల్యూ న్యూస్):** డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నిన్న తెలంగాణలోని కొండగట్టు వెళ్లిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా పవన్ చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశం అయ్యాయి.తెలంగాణలోనూ జనసేన క్రియాశీలకంగా ఉంటుందని, తెలంగాణలోనూ తాము బీజేపీతో కలిసి కొనసాగుతామని పవన్ చెప్పారు. దీనిపై కేంద్ర సహాయమంత్రి బండి సంజయ్ స్పందించారు. 'పవన్ కల్యాణ్ జనసేన పార్టీ అధ్యక్షుడిగా తన ఆలోచనను ప్రకటించారు. ఆయన ఆలోచన మంచిదే కావొచ్చు.మా పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా గారు, మా రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి గారు. జనసేన వాళ్లే ముందుగా ప్రతిపాదన తీసుకువచ్చారు కాబట్టి దానిపై మా రాష్ట్ర అధ్యక్షుడు, జాతీయ అధ్యక్షుడు, పార్టీలో అందరూ కూర్చుని చర్చిస్తాం. ప్రజల అభిప్రాయం, కార్యకర్తల అభిప్రాయం, నాయకుల అభిప్రాయం సేకరించి అందుకు అనుగుణంగా వ్యవహరిస్తాం. అంతేతప్ప, ఎవరికి వారుగా పొత్తుపై నిర్ణయం తీసుకోలేం మాది అలాంటి పార్టీ కాదు. జనసేన పార్టీ ప్రతిపాదను బీజేపీ నాయకత్వం చూసుకుంటుంది' అని బండి సంజయ్ వివరించారు. తెలంగాణలో గత అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ–జనసేన పొత్తు పెట్టుకుని పోటీ చేసిన సంగతి తెలిసిందే. పొత్తులో భాగంగా జనసేన 8 అసెంబ్లీ స్థానాల్లో పోటీ చేయగా, డిపాజిట్లు గల్లంతయ్యాయి.




# ప్రభుత్వ ఆదేశాలన్నీ భారతీయ భాషల్లో ఉండాలి: వెంకయ్య నాయుడు

**హైదరాబాద్,జూన్ 30 (పిసిడబ్ల్యూ న్యూస్):** మాతృభాష, సోదర భాష తర్వాతే ఇతర భాషలకు ప్రాధాన్యం ఇవ్వాలని మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు అన్నారు. 'మాతృభాషలను కేంద్రం ప్రోత్సహించడం గొప్ప విషయం.ప్రభుత్వ ఆదేశాలన్నీ భారతీయ భాషల్లో ఉండాలి. ఆంగ్లంలో ఉండాలని కోరుతున్నా. నేను ఆంగ్ల భాషకు వ్యతిరేకం కాదు' అని తన జీవితంపై రూపొందించబడిన పుస్తకాల విడుదల సందర్భంగా ఆయన వ్యాఖ్యానించారు.



# పోలవరం ప్రాజెక్టును పరిశీలించిన అంతర్జాతీయ నిపుణులు..

**హైదరాబాద్,జూన్ 30 (పిసిడబ్ల్యూ న్యూస్):** వైసీపీ ప్రభుత్వ తప్పుడు నిర్ణయాలతో పోలవరం ప్రాజెక్టుకు జరిగిన నష్టంపై చంద్రబాబు సర్కారు అంతర్జాతీయ నిపుణులతో విచారణ చేపట్టింది.ఇందులో భాగంగా అమెరికా, కెనడాల నుంచి వచ్చిన జలవనరుల నిపుణులు నలుగురు ఆదివారం ఉదయం ప్రాజెక్టు వద్దకు చేరుకుని, పరిసరాలను పరిశీలించారు. ప్రాజెక్టుకు సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇందులో అమెరికాకు చెందిన డేవిడ్ పి పాల్, గెయిన్ ఫ్రాంకో డి సిక్కో, కెనడాకు చెందిన రిచర్డ్ డానెల్లీ, సీన్ హించ్ బెర్గర్ ఉన్నారు. జులై 3 వరకు జరగనున్న ఈ టూర్ లో భాగంగా డయాఫ్రం వాల్, రెండు కాఫర్ డ్యాంలు, గైడ్ బండ్లను పరిశీలించి, ప్రాజెక్టు డిజైన్ నుంచి ఇప్పటి వరకు జరిగిన నిర్మాణంపై సమగ్ర అధ్యయనం చేయనున్నారు. తర్వాత పోలవరం ప్రాజెక్టుపై కేంద్ర, రాష్ట్ర



## వరంగల్ భద్రకాళి దేవాలయం హుండీ లెక్కింపు





**హనుమకొండ ప్రతినిధి, జూన్ 30 (పిసిడబ్ల్యూ న్యూస్):** వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళీ దేవస్థానం హుండీలు లెక్కింపు కార్యక్రమం ఆలయ ఈఓ శేషుభారతి, ప్రధానార్చకులు భద్రకాళి శేషులు అధ్వర్యంలో లెక్కింపు జరుపగా రూ. 56,75,293 (యాభై ఆరు లక్షల డెబ్బది ఏడు వేల రెండు వందల తొంభై మూడు రూపాయలు) ఆదాయం సమకూరినట్లు ఈవో శేషు భారతి తెలిపారు. హుండీలో వెళ్ళినటువంటి మిశ్రమ బంగారం, వెండి తిరిగి సీలు వేసి హుండీలో వేయడం జరిగింది. విదేశీ కరెన్సీ 293 యూ.ఎస్.ఏ డాలర్లు, 20 కెనడా డాలర్లు, 50 యూ.ఏ.ఈ దిరమ్స్, 805 ఆస్ట్రేలియా డాలర్లు, 20 బ్యాంక్ ఆఫ్ ఇంగ్లండ్ పౌండ్స్ లభించాయి. ఈ హుండీ లెక్కింపు కార్యక్రమం జి. సంజీవరెడ్డి పర్యవేక్షణలో నిర్వహించగా శ్రీ లలితా సేవా ట్రస్ట్, సిరిసిల్లా సభ్యులు 130 మంది పాల్గొన్నారు.

## పదవి విరమణ పొందిన ఎస్ఐ ఎం.కే బైగ్‌ని ఘనంగా సన్మానించిన జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్



**మహబూబాబాద్, జూన్ 30 (పిసిడబ్ల్యూ న్యూస్):** పదవీకాలం ముగిసిన 38 సంవత్సరాలు సుదీర్ఘ కాలం పోలీసు శాఖకు సేవలందించి పదవి విరమణ పొందిన ఎస్.ఐ ఎం.కే బేగ్ (స్టేషన్ ఘన్పూర్) మహబూబాబాద్ జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్సైగా విధులు నిర్వహించి పదవీ విరమణ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రతీ ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ అనివార్యమన్నారు. ఎన్నో సవాళ్లతో కూడుకుని వున్న పోలీస్ ఉద్యోగం సంపూర్ణంగా చేసి పదవి విరమణ పొందడమే గొప్ప విజయం అన్నారు.ఇంతకాలం సేవలందించారని, కుటుంబ సభ్యుల సహకారం కూడా ఎంతో ఉందన్నారు. పదవి విరమణ పొందుతున్న ప్రతి ఉద్యోగి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు. ఎస్పీ చేతుల మీదుగా పూల మాల వేసి శాలువాతో సత్కరించారు. వారికి జ్ఞాపికలు అందచేసి శుభాకాంక్షలు తెలిపారు.

# కేంద్ర మంత్రి మనోహల్లాల్ ఖట్టర్‌కి, సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య

- ఇటీవల ఢిల్లీలో కేంద్ర మంత్రి మనోహల్లాల్ ఖట్టర్ ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో కలిసి స్మార్ట్ సిటీ మిషన్ కాలమరమితిని పొడిగించాలని విజ్ఞప్తి
- కేంద్రం స్మార్ట్ సిటీ మిషన్ 2025 మార్చి 31 వరకు పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ



**హనుమకొండ ప్రతినిధి, జూన్ 30 (పిసిడబ్ల్యూ న్యూస్):** స్మార్ట్ సిటీ మిషన్ ను 2025 మార్చి వరకు పొడిగించేందుకు కేంద్రం ఆమోదం తెలపడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ కేంద్ర హౌసింగ్, పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహల్లాల్ ఖట్టర్ కి, తెలంగాణ పిసిసి అధ్యక్షులు, ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి కి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య కృతజ్ఞతలు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 24న ఢిల్లీలో కేంద్ర మంత్రి మనోహల్లాల్ ఖట్టర్ ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో కలిసి స్మార్ట్ సిటీ మిషన్ కింద చేపట్ట పనులు కొన్ని పూర్తి చేయగా, చాలా వరకు పెండింగ్ లో ఉన్నందున కాలపరిమితిని మరో ఏడాది వరకు పొడిగించాలని ఎంపీ డా.కడియం కావ్య విజ్ఞప్తి చేశారు. అందుకు సానుకూలంగా స్పందించిన కేంద్రం స్మార్ట్ సిటీ మిషన్ 2025 మార్చి 31 వరకు పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం హర్షణీయం అన్నారు. ఇక వరంగల్ ప్రజలకు మరిన్ని మెరుగైన సౌకర్యాలు అందనున్నాయని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో వరంగల్ నగరాన్ని స్మార్ట్‌సిటీ పథకంలో భాగంగా మరింత అభివృద్ధి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా వరంగల్ పార్లమెంట్ పరిధిలోని ప్రజలందరి తరుపున ఎంపీ డా. కడియం కావ్య కేంద్ర మంత్రి మనోహల్లాల్ ఖట్టర్ కి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలియజేశారు.

# బిఆర్ఎస్ ప్రభుత్వంలో రైతు బంధు పధకం దుర్వినియోగం

- బిఆర్ఎస్ ప్రభుత్వంలో గుట్టలకు చెరువులకు రైతు బంధు ఇచ్చారు కెసిఆర్
- ఐదు నుండి పది ఎకరాల చిన్న సన్నకారు రైతులకు రైతు బంధు ఇవ్వాలి
- పిఏసియాస్ చైర్మన్ ఎరుకొండ రవీందర్ గౌడ్



**ఆత్మకూరు, జూన్ 30 (పిసిడబ్ల్యూ న్యూస్):** గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో మాజి సిఎం కెసిఆర్ రైతుబంధు పథకం గుట్టలకు చెరువులకు ఇచ్చి దుర్వినియోగ పరచారాని ఆత్మకూరు పిఏసియాస్ చైర్మన్ ఎరుకొండ రవిందర్ గౌడ్ అన్నారు. ఆదివారం ఆత్మకూరు మండల కేంద్రంలోని ప్రాధమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ రవీందర్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన మహా సభకు ముఖ్య అతిధులుగా డి సి ఓ నగేశ్వర్ రావు, నోడల్ ఆఫీసర్ విజయ్ భాస్కర్ రెడ్డి హాజరై రైతు బందు పథకం పై రైతుల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం మహా సభకు హాజరైన రైతులు మాట్లాడుతు గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో గుట్టలకు హైవేలకు రైతుబందు వేసి రాష్ట్రంలో ఉన్న రైతులందరికీ మోసం చేశారని రైతుల సొమ్ము రాళ్లపాలయిందని అందుకే రైతులమంతా మార్పు కోరుకున్నామని అందుకే బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దింపామని వారు అన్నారు. సామాన్య ప్రజలకు, రైతుల కు రైతు బందు పథకంతో ఎలాంటి న్యాయం జరగలేదని తెలిపా రు. తెలంగాణ రాష్ట్రాన్ని మాజి ముఖ్యమంత్రి కెసిఆర్ రైతు బంధు పథకం పేరుతో రాష్ట్రాన్ని అప్పుల్లో పడేసారని స్థానిక రైతులు ఆగ్రహం వ్యక్తం చేసారు. ఇకనైనా రైతుల సమస్యలను సిఎం రేవంత్ రెడ్డి తెలుసుకొని రైతులు పండించే పంటలకు గిట్టు బాటు ధర కల్పించాలని 5 నుండి 10 ఎకరాల లోపు ఉన్న చిన్న సన్న కారు రైతులకు రైతుబందు ఇవ్వాలని అధికారులను కోరారు. డిసివో నాగేశ్వర్ రావు, నోడల్ ఆఫీసర్ విజయ్ భాస్కర్ రెడ్డి, సిఓ ఓం ప్రకాష్ రెడ్డి,డైరెక్టర్ లు జైపాల్ రెడ్డి, దుగ్యాల శ్రీను, నత్తి సుధాకర్,వీర్ల వెంకటరమణ, కంచె సతీష్‌లు పాల్గొన్నారు.

# ప్రకృతి నియమాలను ఆచరించాలి

- ప్రజా కవి జయరాజు
- వరంగల్ కేంద్రంగా విశ్వ సమాజం ఆవిర్భావం







**హనుమకొండ, జూన్ 30 (పిసిడబ్ల్యూ న్యూస్):** భూమి గాలి నీరు అగ్ని ఆకాశం తో ఏర్పడిన ప్రకృతి నియమాలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని ప్రజా కవి జయరాజు అన్నారు.ఆదివారం హనుమకొండలోని జయకృష్ణ కాన్ఫరెన్స్ హాల్లో జరిగిన విశ్వ సమాజం ఆవిర్భావ సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. సీనియర్ జర్నలిస్ట్ నాగబెల్లి జితేందర్ సామ్రాట్ తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర నాయకులు దురుసోజు రమేష్ ల అధ్యక్షతన జరిగిన విశ్వ సమాజం ఆవిర్భావ సభలో ప్రజా కవి జయరాజు విశ్వ సమాజం లక్ష ప్రకటనను ఆవిష్కరించారు. ప్రముఖ కవి విమర్శకులు గుంటూరు లక్ష్మీ నరసయ్య ప్రధాన వక్తగా పాల్గొని విశ్వ సమాజం జీవన సరళి(నియమావళి)ని ఆవిష్కరించారు. ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ విశ్వ సమాజం అవగాహన పత్రాన్ని ఆవిష్కరించారు. అనంతరం ముఖ్య అతిధి అతిధి జయరాజు మాట్లాడుతూ ప్రకృతిని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు విశ్వ సమాజం ఆవిర్భావం ద్వారా ప్రకృతి ప్రకృతి ఆధారిత మానవ జీవన విధానాన్ని ముందుకు తీసుకపోవాలని విశ్వ సమాజానికి సూచించారు. ప్రకృతి వనరుల విధ్వంసానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమానికి విశ్వ సమాజం శ్రీకారం చుట్టాలని కోరారు. ప్రధానోత్తగా పాల్గొన్న కవి విమర్శకులు గుంటూరు లక్ష్మీ నరసయ్య మాట్లాడుతూ భౌతిక వాద తత్వాన్ని గాలి నీరు భూమి అగ్ని ఆకాశం వంటి ప్రకృతి అంశాలకు అన్వయించి ప్రజలకు వివరించడానికి ఏర్పడుతున్న విశ్వ సమాజాన్ని అభినందించారు విశ్వ సమాజం ద్వారా బౌతిక వాదం, శాస్త్రీయ దృక్పథం ప్రజాస్వామిక విలువలతో ప్రకృతి ఆధారంగా మానవ సంస్కృతి నిర్మాణానికి కోల్పోవడం నేటి సమాజానికి అత్యంత అవసరమని అన్నారు మారుతున్న భౌతిక పరిస్థితులను నిరంతరం అధ్యయనం చేయడం ద్వారా సమాజాన్ని చైతన్యం చేయాలని పిలుపునిచ్చారు. విశ్వ సమాజం వ్యవస్థాపకులు విశ్వ జంపాల మాట్లాడుతూ అమానవీయమైన మానవ జీవన సంస్కృతి నాగరికతలను గాలి నీరు భూమి అగ్ని ఆకాశాలను, వాటి ద్వారా ఏర్పడిన ప్రకృతిని ఆధారంగా చేసుకొని మానవీయ సంస్కృతిని నిర్మించడానికే విశ్వ సమాజాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. విశ్వ సమాజం లక్ష్య ప్రకటన జీవన సరళి అవగాహన పత్రాన్ని ప్రతి ఒక్కరూ ఆచరించే విధంగా చర్చించి సమావేశంలో రూపొందించామన్నారు. సమాజంలోని ప్రతి ఒక్కరు విశ్వ సమాజం అవగాహనలో ఆచరణలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు . నూతన ఆలోచన విధానాలతో మానవ నాగరికత సంస్కృతులను నిర్మించడానికి విశ్వ సమాజం కృషి చేస్తుందన్నారు.విశ్వ సమాజం లక్ష్య ప్రకటన, జీవన సరళి (నియమావళి) , అవగాహన పత్రాన్ని మొదటి తిర్మాణంగా, భూమి గాలి నీరు అగ్ని ఆకాశాలను పంచ భూతల పేరుతో కాకుండా జీవ కారకాలు అనే పేరుతో పిలువాలని ఈ సభలో తీర్మానించి ఆమోదించారు.ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ, తెలంగాణ సామాజిక ఉద్యమకారులు గురజాల రవీందర్, విశ్వ సమాజం నాయకులు బాజ సైదులు, టీపీఎఫ్ కో కన్వీనర్ బి రమాదేవి, అసిస్టెంట్ ప్రొఫెసర్ సతీష్ బైరెడ్డి, ప్రముఖ సైకియాట్రిస్ట్ డాక్టర్ బి జగదీష్ బాబు ఎన్ఐటి వరంగల్ ప్రొఫెసర్ వి రమణ, బీసీ ఉద్యమ నాయకులు సాయిని నరేందర్, పటేల్ వనజ, సీనియర్ జర్నలిస్టు చిర్ర రవి, విశ్వ సమాజం నిర్వాహకులు కూతురు సత్యనారాయణ, అంకేశ్వర ఐలయ్య, భూక్య సత్యనారాయణ, ఎడ్ల కొమురయ్య, లింగంపల్లి దయానంద్, విజయ్ దేవి రెడ్డి, పగిడి పాల వెంకటరావు, జంగం వేణు, జన్నారపు మురళీ తారక రామారావు, గోసు వెంకటేశ్వర్లు, సురేందర్, చాగంటి కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# మీ విచారణలో నిష్పాక్షికత లేదు

- ప్రాజెక్టులకు అనుమతులు ఇచ్చిన వారందరినీ విచారించండి- అప్పుడే సమగ్ర దర్యాప్తు జరిపినట్టుం
- కరెంటు కొనుగోళ్లు, ప్రాజెక్టుల విషయంలో మేం ఎలాంటి తప్పులు చేయలేదు :జస్టిస్ ఎల్ నర్సింహారెడ్డి కమిషన్కు మాజీ మంత్రి జగదీశ్రెడ్డి లేఖ

**హైదరాబాద్,జూన్ 30 (పిసిడబ్ల్యూ న్యూస్):** 'మా రాజకీయ ప్రత్యర్థులు చేసిన వాదనలతో మీరు ఏకీభవిస్తున్నట్టు మీ మాటల్లో స్పష్టమైంది. ఇది సహజ న్యాయ సూత్రాలకు విరుద్ధం. మీ విచారణలో నిష్పాక్షికత ఎంతమాత్రం కనిపించట్లేదు' ఛత్తీస్గఢ్ ఒప్పందం, యాదాద్రి, భద్రాద్రి థర్మల్ కేంద్రాల నిర్మాణంపై విచారణ కోసం ప్రభుత్వం నియమించిన జస్టిస్ ఎల్ నర్సింహారెడ్డి ఏకసభ్య కమిషన్కు మాజీ విద్యుత్శాఖ మంత్రి జీ జగదీశ్రెడ్డి రాసిన లేఖలోని సారాంశం ఇది. విచారణ పూర్తికాకముందే విలేకరుల సమావేశం నిర్వహించడం సంప్రదాయాలకు విరుద్ధం అంటూ ఆ లేఖలో కమిషన్పై విరుచుకుపడ్డారు. ఇప్పటి వరకు జరిపిన విచారణలో వచ్చిన అంశాలకు వివరణ ఇవ్వాలని రెండోసారి కమిషన్ ఆయనకు నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. దీనికి ఆయన శనివారం 8 పేజీల సుదీర్ఘ వివరణను కమిషన్కు పంపారు. గతంలో కేసీఆర్ కమిషన్కు రాసిన అంశాలు, అభ్యంతరాలనే మాజీ మంత్రి కూడా లేఖలో ప్రస్తావించారు. ఛత్తీస్గఢ్ ఒప్పందం రెండు రాష్ట్ర ప్రభుత్వాల మధ్య జరిగిందనీ, విచారణ కమిషన్ ఆ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి రమణ్సింగ్తో పాటు అక్కడి అధికారుల్ని కూడా విచారించాలని లేఖలో కోరారు. యాదాద్రి, భద్రాద్రి థర్మల్ కేంద్రాల నిర్మాణాలకు అనుమతులు ఇచ్చిన కేంద్ర సంస్థల ఉన్నతాధికారుల్ని కూడా విచారణ జరపాలనీ, అప్పుడు సమగ్ర విచారణ జరిగనట్టు అవుతుందని అభిప్రాయపడ్డారు. ఏదో నష్టంజరిగిపోయింది. ఇక లెక్కగట్టడమే తరువాయి అన్నట్టు ఉన్న కమిషన్ వ్యాఖ్యలతో పత్రికల్లో రూ.6 వేల కోట్ల నష్టం అంటూ వార్తలు రావడాన్ని ఆయన తప్పు పట్టారు. రాష్ట్ర విభజన, ఆనాటి విద్యుత్రంగ పరిస్థితులు, ఆంధ్రప్రదేశ్తో కరెంటు పంచాయతీ, కరెంటు కోతలు, రైతుల ఇక్కట్లు, పారిశ్రామికవేత్తల అవస్థలు అన్నింటినీ పరిగణనలోకి తీసుకొని, అప్పటి పరిస్థితులకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకున్నామని ఆ లేఖలో వివరణ ఇచ్చారు. తామెక్కడా ఉద్దేశ్యపూర్వకంగా ఎలాంటి తప్పులు చేయలేదనీ, రాష్ట్రాభివృద్ధే లక్ష్యంగా పనిచేశామన్నారు. కమిషన్ ఎదుట ఇప్పుడు ఎవరైతే అభ్యంతరాలు లేవనెత్తారోవారంతా విద్యుత్ నియంత్రణ మండలి (ఈఆర్సీ) ముందు కూడా ఇవే అభ్యంతరాలు లేవనెత్తారనీ, అసెంబ్లీలోనూ ఇవే అంశాలను ప్రస్తావిస్తే, వాటికి అక్కడే పూర్తిస్థాయి వివరణలు ఇచ్చామని స్పష్టం చేశారు. ఇదే తరహాలో మాజీ సీఎం కేసీఆర్కు కూడా కమిషన్ రెండోసారి నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. వాటిపై ఆయన హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై తీర్పు సోమవారం వెల్లడికానుంది.



# వరంగల్ నగరంలో సీఎం పర్యటన వల్ల ఒరిగిందేమీ లేదు..!

**● టెక్స్టైల్ పార్క్‌లో ఉన్న కంపెనీలలో అక్కడి రైతులకు, వారి పిల్లలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలి**



**హనుమకొండ ప్రతినిధి, జూన్ 30 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి వరంగల్ నగర పర్యటనలో వరంగల్ నగర ప్రజలు గంపెడు ఆశలు పెట్టుకున్నారని, వారి ఆశలు అడియాశలు అయ్యాయని, ప్రైవేట్ హాస్పటల్ ఓపెనింగ్ మీద ఉన్న శ్రద్ధ, నగర అభివృద్ధిపై, నిధుల మంజూరు పై స్పష్టమైన హామీ ఇవ్వకపోవడం ఏమిటని మాజీ ఎమ్మెల్యేలు వినయ్ భాస్కర్, చల్లా ధర్మారెడ్డి, ఇది సుదర్శన్ రెడ్డి లు విమర్శించారు. ఆదివారం హనుమకొండ జిల్లా బాలసముద్రంలోని బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే వినయ్ భాస్కర్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి ఈ చరిత్రాత్మక నగరానికి కేవలం ఒక ప్రయివేటు హాస్పిటల్ ప్రారంభోత్సవానికి వచ్చారు, పెద్దల వైద్యం మీద ఉన్న శ్రద్ధ పేదల వైద్యం మీద లేదని ఎద్దేవా చేశారు. అజంజాహి మిల్స్ ను కాంగ్రెస్ మూసి వేస్తే, టిడిపి ప్రభుత్వం ఆ మిల్స్ లోని మెషీన్స్ ను కుడా అమ్ముకుంది కానీ, కెసిఆర్ దేశంలోనే అతిపెద్ద టెక్స్టైల్ పార్కును ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఏర్పాటు చేశారు. 2100 పడకలతో వరంగల్ లో 24 అంతస్థుల సూపర్ స్పెషలిటీ హాస్పిటల్ ని కెసిఆర్ నిర్మించ తలపెడితే... నిన్న సీఎం కేవలం 5 నిమిషాలు చూసి అక్కడ పని చేస్తున్న కాంట్రాక్టర్లను బెదిరించడం లాంటి పనులు చేశారని ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి కలెక్టరేట్ లో సమావేశం నిర్వహించారు..కనీసం అట్టి కలెక్టరేట్ ప్రజలకు అన్నిరకాలుగా ఉపయోగ పడుతున్న కలెక్టరేట్ గురించి చెప్పలేదు. 2020వ సంవత్సరంలో నగరం అతలాకుతలం అయితే స్పందించి 25 కోట్లు ఇచ్చారు. సమ్మయ్య నగర్, టీవీ టవర్ లాంటి పలు కాలనీ లు వరదల్లో మునుగుతుంటే 75 కోట్లు నిధులు కేటాయించి, ముంపు సమస్యను పరిష్కారించారు. 6000 కోట్లు నగరాభివృద్ధికి కావాలని నిన్న ఇక్కడి ఎమ్మెల్యే లు, మంత్రులు ముఖ్యమంత్రి కి చెప్పారు.. నేను బహిరంగంగా సవాలు చేస్తున్నాను.. గెలిచి 7 నెలలు అయినా ఒక్క రూపాయి నగరానికి తీసుకురాలేదు. నిన్న అక్రమంగా మా విద్యార్థులను అరెస్టు చేశారు. ముఖ్యమంత్రి కలెక్టరేట్ లో కాకుండా ప్రయివేటు హాస్పిటల్ లో ప్రెస్ మీట్ పెట్టడం బాగా లేదు.ఎంజీఎం లో కూడా అడుగు పెట్టలేదు.. కానీ ప్రయివేటు హాస్పిటల్ ఓపెనింగ్ కి మాత్రం వెళ్లారని దుయ్యబట్టారు. అదేవిధంగా మాజీ ఎమ్మెల్యే ధర్మా రెడ్డి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హుటాహుటిన ఢిల్లీ నుండి వరంగల్ కి వస్తే ఏదో జరుగుతుంది అని అనుకున్నాము.. కానీ ఆయన వచ్చింది ఒక ప్రయివేటు హిస్పిటల్ ఓపెనింగ్ కి మాత్రమే అని, టెక్స్టైల్ పార్క్ కోసం ఆనాడు 1300 ఎకరాలు భూ సేకరణ చేసాము...2022 లో కేంద్రం 500 కోట్లు పీఎం మిత్ర ఫథకం క్రింద ఇస్తాము అన్నారు...ఆ డబ్బులు మా హయాంలోనే మంజూరు అయ్యాయి..కానీ విడుదల చేయలేదు. వెంటనే అట్టి డబ్బుల విడుదలకు ప్రభుత్వం కృషి చేయాలన్నారు. టెక్స్టైల్ పార్క్ చుట్టుపక్కల గ్రామాల వారికి 500 నుండి 600 కోట్లు మౌలిక సదుపాయాల కోసం ఆ నాడు కేటాయించాము. చింతపల్లి నుండి 4 లైన్స్ రోడ్ ను వెంటనే ప్రారంభించాలి. టెక్స్టైల్ పార్క్ లో భూములు కోల్పోయిన రైతులకు ఎకరానికి 100 గజాల చొప్పున ఆ నాడు ఇప్పించాము.. ఈ 100 గజాల రైతులకు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇస్తాము అని ఈ ప్రభుత్వం అన్నది...త్వరగా వారికి ఇల్లులు మంజూరు చేయాలి. కైటెక్స్ పరిశ్రమ వర్షాలకు దెబ్బతిన్నది.. తద్వారా ఆ పరిశ్రమలోకి వర్షాల వల్ల వాటర్ రాకుండా ఏర్పాట్లు చేయాలి. పాపం నిన్న పరకాల ఎమ్మెల్యే ఎక్కడ ఉన్నడో తెలియదు...ఏ పేపర్ లో చూసినా కనిపించలేదు. చుట్టుపక్కల గ్రామాలకు వెంటనే మౌలిక సదుపాయాలు కల్పించాలి. స్మార్ట్ సిటీ ఫండ్ పై గెలిచి 6 నెలలు అవుతున్నా ఒక్క రివ్యూ మీటింగ్ కుడా వరంగల్ లో పెట్టలేదు, ఇక్కడి ఎమ్మెల్యేలు డ్రామాలు ఆపి స్మార్ట్ సిటీ ఫండ్ పై దృష్టి పెట్టాలి. టెక్స్టైల్ పార్క్ లో ఉన్న కంపెనీ లలో అక్కడి రైతులకు %ం% వారి పిల్లలకు మొదటి ప్రాధాన్యత క్రింద ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నానన్నారు. అదేవిధంగా పెద్ది సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ.. సీఎం వస్తే ప్రతిపక్ష పార్టీ లుగా నిరసన చేయడం , వినతి పత్రాలు ఇవ్వడం సర్వసాధారణం, కానీ మొదటి సారిగా నగరానికి వస్తున్నాడని, ఎలాంటి ప్రతిఘటన కార్యక్రమాలు చేయలేదన్నారు.సీఎం పర్యటన వల్ల వరంగల్ కి ఒరిగింది ఏమీ లేదని,సీఎం పనితీరు పట్ల వాళ్ళ ఎమ్మెల్యే లకే విశ్వాసం తగ్గిందని ఆరోపించారు. 38 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యే లు రేవంత్ రెడ్డి ని వ్యతిరేకిస్తున్నారని,కేవలం 26 మంది ఎమ్మెల్యే లు మాత్రమే రేవంత్ రెడ్డిని బలపరుస్తున్నారని,ఇద్దరు కేబినేట్ మంత్రులు శ్రీధర్ బాబు , పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాటలనే అధికారిక మాటలుగా తీసుకోవాలి అని క్యాబినెట్ లో సీఎం అన్నారు. మరి సురేఖ, సీతక్క లాంటి వాళ్ళు చెప్పిన మాటలకు విలువలేదా అని ప్రశ్నించారు..?నిన్నటి సీఎం పర్యటన వల్ల 3 కోట్ల ప్రజాధనం వృధా అయిందని విమర్శించారు. సాగునీటి ప్రాజెక్టులపై చర్చ, వరంగల్ జిల్లాపై సమగ్ర రివ్యూ మీటింగ్స్ ఇప్పటికీ జరగలేదన్నారు. ఇప్పటికైనా నగరంపై ప్రత్యేక దృష్టి పెట్టి స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దాలని వార్ డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో చైర్మన్లు నాగూర్ల వెంకటేశ్వర్లు, మర్రి యాదవ రెడ్డి, పార్టీ నేతలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ కో-ఆపరేటివ్ బ్యాంక్ పురోగతిలో భాగంగా అదనంగా మరో నాలుగు శాఖలు




**వరంగల్ ప్రతినిధి, జూన్ 30 (పిసిడబ్ల్యూ న్యూస్):** వరంగల్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంకు పురోగతిలో ఆరు శాఖలకు మరో అదనంగా నాలుగు శాఖలు ఏర్పాటు చేయబోతున్నామని తెలుపుటకు సంతోషిస్తున్నామని వరంగల్ కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రవల్లి ప్రదీప్ రావు అన్నారు. ఆదివారం వరంగల్ జిల్లా కేంద్రంలోని కె ఆర్ గార్డెన్ లో వరంగల్ కో-ఆపరేటివ్ బ్యాంక్ 28వ వార్షిక మహాజనసభ ఘనంగా జరిగింది. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి, అనంతరం ఏర్పాటు చేసిన మహాజనసభ సమావేశానికి సభాధ్యక్షులుగా చైర్మన్ పెద్దపల్లి ప్రదీప్ రావు వ్యవహరించారు. ఈ సందర్భంగా వక్తలు గడచిన 2023/24 ఆర్థిక సంవత్సరం ప్రగతి పై సవివరంగా వాటాదారులకు వివరించారు. అనంతరం చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు మాట్లాడుతూ.. బ్యాంకుకు ఇప్పుడున్న ఆరు శాఖలకు అదనంగా మరో నాలుగు శాఖలకు ఆర్బిఐ అనుమతి ఇచ్చిందని, అలాగే 2023/24 ఆర్థిక సంవత్సరమునకు బ్యాంకు రూ.191.72 కోట్ల డిపాజిట్ల సేకరణతో, రూ.136.16 కోట్ల మంజూరి తో మొత్తం రూ. 327.88 కోట్ల బిజినెస్ టర్నోవర్ కలిగి ఉన్నది అన్నారు. ముఖ్యంగా ఇటీవల కాలంలో వరంగల్ శాఖ నూతన ప్రాంగణంలోకి మార్చుకోవడం ఆధునిక వసతుల ఏర్పాటుతోపాటు ప్రస్తుతం ఉన్న ఏటీఎంలకు అదనంగా వరంగల్ శాఖ క్రింది అంతస్తులో రెండు ఏటీఎంలో ఏర్పాటు చేసి వరంగల్ ఖాతాదారులకు కూడా బ్యాంకు ఎటిఎం సేవలను కల్పించడం జరిగిందన్నారు. దీంతో మొత్తం బ్యాంకు 6 ఏటీఎం ద్వారా సేవలు అందించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా సామాజిక సేవా కార్యక్రమంలో భాగంగా అనాథ పిల్లల విద్యాభ్యాసం కొరకు బ్యాంకు నుండి పుస్తకాలు యూనిఫార్మ్ పంపిణీ చేయడం జరుగు తుందని, సారీ రా అంగవైకల్యం కలిగిన వికలాంగులకు మూడు చక్రాల సైకిల్ కొరకు ఆర్థిక సాయం అందించడం జరిగిందన్నారు. విద్యారంగంలో విశేష ప్రతిభ కనబరిచిన పేద విద్యార్థులు ఉన్నత విద్యాభ్యాసం కోసం ఆర్థిక సాయం అందించడం జరిగిందన్నారు. ఈ సమావేశం లో వైస్ చైర్మన్ తోట జగన్నాథం బ్యాంకు డైరెక్టర్లు వేణుగోపాల్, కూరపాటి చంద్రమౌళి, తోట సంపత్ కుమార్, మహమ్మద్ గౌస్ ద్దీన్, డాక్టర్ పవన్ కుమార్, బొమ్మినేని పాపిరెడ్డి, పొన్న హరినాథ్, పోలేపాక రవికుమార్, బందారి భార్గవి, మంద స్వప్న, నామినేటెడ్ డైరెక్టర్లు అప్ప రాజు రాజేంద్ర కుమార్, పుల్లూరు సుధాకర్, అర్బన్ బ్యాంకు ఉద్యోగులు, వాటాదారులు, అకౌంట్ హెూల్డర్స్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలనలో అరెస్టులు న్యాయమా..?

**● నిరుద్యోగుల హామీలు వెంటనే నెరవేర్చాలి**

**● రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం కాకతీయ విశ్వవిద్యాలయం అధ్యక్షులు బైరపాక ప్రశాంత్**




**హనుమకొండ ప్రతినిధి, జూన్ 30 (పిసిడబ్ల్యూ న్యూస్):** మాది ప్రజా పాలన చెప్పే కాంగ్రెస్ ప్రభుత్వం, బిఆర్ఎస్వి విద్యార్థి నాయకులను ఆకారణంగా అరెస్టు చేయడం న్యాయమా..? అని బైరపాక ప్రశాంత్ అన్నారు. ఆదివారం హనుమకొండ జిల్లా బాలసముద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం బైరపాక ప్రశాంత్ మాట్లాడుతూ.. శనివారం సీఎం రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన అని, చెప్పుకుంటూ, బిఆర్ఎస్వి విద్యార్థి నాయకులను అరెస్టులు చేసి తీవ్ర ఇబ్బందులకు గురిచేసిన దాన్ని ఖండిస్తున్నామని అన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగ క్యాలెండర్, గ్రూప్ -2, రెండుకు, గ్రూప్- 3 మూడు వేలకు ఉద్యోగాలు పెంచుతామన్న హామీ ఏమైందని, నిరుద్యోగ సమస్యలు తుంగలో తొక్కినందుకు గాను ముఖ్యమంత్రిని సమాధానం చెప్పాలని అంటే అక్రమంగా అరెస్టు చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని, తెలంగాణ స్వరాష్ట్రం కోసం ఏ విధంగా అయితే పోరాటం చేసామో.. అదే తరహాలో నిరుద్యోగ యువత తరపున పోరాటం చేస్తామని, మరోవైపు విద్యా వ్యవస్థను నిర్లక్ష్యం చేస్తున్నారని, ప్రైవేట్ విద్యాసంస్థలు ఫీజు దోపిడీకి పాల్పడుతున్నారని, వాటిని అరికట్టడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. 7000 పైన ఉన్న ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ విడుదల చేయాలని, నిరుద్యోగులు నోటిఫికేషన్ లేక తీవ్ర మనోవేదన గురవుతున్నారని, నోటిఫికేషన్ విడుదల చేయకపోవడంలో ఆంతర్యం ఏమిటని, గ్రూప్ -1 లో 1:100 నిష్పత్తితో అభ్యర్థులను ఎంపిక చేయాలని, రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే తొలి క్యాబినెట్ లోనే 25 వేల తో మెగా డీఎస్సీ నిర్ణయం తీసుకొని నోటిఫికేషన్ విడుదల చేస్తామన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇప్పుడు ఎక్కడున్నారని , జాబ్ క్యాలెండర్ ఏమైందని ప్రశ్నించారు, యూనివర్సిటీలకు రెగ్యులర్ వీసీలను నియమించాలని, నిరుద్యోగులను నమ్మించి గొంతు కోశారని, మీరు ఇచ్చిన హామీలు నెరవేర్చకపోతే కాంగ్రెస్ ప్రభుత్వనికి ప్రజా, నిరుద్యోగ వ్యతిరేకత ఎదురుకొక తప్పదని, మీరిచ్చిన హామీలను నెరవేర్చమంటే ప్రశ్నించినటువంటి వారి గొంతులను నొక్కుతూ, అక్రమ అరెస్టులు చేస్తూ,విద్యార్థులను తీవ్రంగా వేధిస్తోందని ఆరోపించారు. ఇప్పటికైనా స్థానికంగా ఉన్నటువంటి ఎమ్మెల్యేలు,మంత్రులు నిరుద్యోగుల పట్ల సానుకూల వైఖరిని ప్రదర్శించాలని, ఉద్యోగ క్యాలెండర్ ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. బిఆర్ఎస్వి ఉపాధ్యక్షుడు కంజర్ల మనోజ్ కుమార్, అర్బన్, రూరల్ కోఆర్డి నేటర్స్ లంక రాజ్ గోపాల్ ,గంద్రకోట రాకేష్ యాదవ్, పిల్లల నాగరాజ్, బిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు గొల్లపల్లి వీరస్వామి, టీజేఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు పబ్బోజ్ శ్రీకాంత్ చారిలు పాల్గొన్నారు.

## ప్రమాదకరంగా మారిన సెంట్రల్ లైటింగ్




**కరీంనగర్, టౌన్ జూన్ 30(పిసిడబ్ల్యూ న్యూస్):**కరీంనగర్ జిల్లాలోనీ రెండవ టౌన్ పోలీసు స్టేషన్ చౌరస్తా వద్ద గల సెంట్రల్ లైటింగ్ సపోర్టింగ్ గద్దె విరిగి కొన్ని నెలలు గడిచినా, పట్టించుకోని విద్యుత్, మున్సిపల్ అధికారులు, నిత్యం రద్దీగా వుండే రహదారి, కుడి వైపు జిల్లా గ్రంథాలయం, ఎడమ వైపు ఉమెన్స్ డిగ్రీ కళాశాల కలవు, సెంట్రల్ లైటింగ్ సపోర్టింగ్ గద్దె కుళడం వల్ల సెంట్రల్ లైటింగ్ స్థంభం ఎప్పుడు పడుతుందో అని స్థానికులు, మరియు అటు నుంచి వెళ్ళే ప్రజలు భయపడుతున్నారు, గట్టిగా వర్షం కురిసిన, ఎదురు గాలులు విచిన పడిపోయే అవకాశం ఉంది.

## అభయ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మహిళలకు కుట్టుమిషన్ పంపిణీ

**● సంస్థ వ్యవస్థాపకులు సుంకు బాలచంద్ర**

**● పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రామారావు**





**సుల్తానాబాద్,జూన్ 30:(పిసిడబ్ల్యూ న్యూస్):**అభయ స్వచ్ఛంద సంస్థ వారి ఆధ్వర్యంలో మహిళలకు ఉచిత కుట్టు శిక్షణ తరగతులు మూడు నెలల పాటు శిక్షణ పొందిన ప్రతి ఒక్క మహిళలకు సబ్సిడితో కుట్టు మిషన్, అలాగే ఒకటి కూడా గైహాజరు లేని వారికి రీఫండ్, ఆరు మంది అభ్యర్థులకు ఐదు వందల నగదు బహుమానంగా సంస్థ వ్యవస్థాపకులు సుంకు బాలా చంద్ర, పెద్దపల్లి శాసన సభ్యులు చింతకుంట విజయ రమణ రావు చేతుల మీదుగా 34 కుట్టు మిషన్లు,సర్టిఫికెట్లు ను పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలం గర్రెపెల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో అభయ వేడుకలో పాల్గొని పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 90 రోజుల్లో 60 రకాల డిజైన్ లు నేర్చుకుని వారికి సాటి ఎవరు లేరని నిరూపించు కున్నారన్నారు,శిక్షణ పొందిన ప్రతీ ఒక్క మహిళకు శిక్షణకు ముందు టైలరింగ్ కిట్ ఇచ్చారని, అభయ సంస్థ చెప్పిన నియమాల ప్రకారం ఇచ్చిన మాట నిలబెట్టుకున్నరనీ అన్నారు.ఈ కార్యక్రమంలో మాజి సింగిల్ విండో చైర్మన్ కల్లెపెల్లి జాని,దివ్యదర్శన రావు,యం పి పి. బాలాజిరావు, మాజి సర్పంచ్ సుజాత రమేష్, యం పి టి సి పులి అనూష, పులి వెంకటేషం జిల్లా కో ఆర్డినేటర్ ఆరెల్లి అరుణ ప్రభంజన్, ట్రైనర్ స్వప్న పరమేశ్వర్, తూర్పాటి సంపత్ తదితరులు పాల్గొన్నారు.


## ఘనంగా పెద్దమ్మ తల్లి బోనాలు

**రామడుగు, జూన్ 30 (పిసిడబ్ల్యూ న్యూస్):** రామడుగు మండల కేంద్రంలో పెద్దమ్మ బోనాల పండుగ సందర్భంగా ఉమ్మడి జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం జిల్లా అధ్యక్షులు పిట్టల రవీందర్ ముదిరాజ్ ఉపాధ్యక్షులు పెసరు కుమారస్వామి గోపాలరావుపేట్ మాజీ చైర్మన్ మామిడి తిరుపతి ముదిరాజ్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బసరవేణి లక్ష్మణ్ మన ఫిషరీ సొసైటీ రాష్ట్ర అధ్యక్షులు మాల కనకయ్య పెద్దమనుషులు ఉత్తం రాయమల్లు బొమ్మెర వేణి తిరుపతి జిట్టవేణి రాజు రాగం లచ్చయ్య జిట్టవేణి అంజిబాబు మామిడి తిరుపతి మామిడి అంజయ్య పాల్గొని పెద్దమ్మతల్లికి పూజా కార్యక్రమాలు నిర్వహించినారు ఈ కార్యక్రమంలో పిట్టల రవీందర్ చైర్మన్ మాట్లాడుతూ రామడుగు మండల కేంద్రంలోని ముదిరాజ్ మత్స కార్మికులకు అన్ని సబ్సిడీ పథకాలు అందేలా పెద్దమ్మ నూతన గుడికి నిర్మాణానికి తన వంతు సహాయ సహకారాలు ప్రభుత్వం ద్వారా తీసుకొచ్చి నిర్మించడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చినారు ఇట్టి కార్యక్రమంలో ముదిరాజ్ కుల సభ్యులు మాజీ గేరే సభ్యులు కుల బంధువులు పాల్గొన్నారు.



## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలి..

- డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందరివాడు..
- డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ చేసిన ఎమ్మెల్యే జిఎస్సార్ డాక్టర్ ఏకు నవీన్..





**టేకుమట్ల, జూన్ 30(పిసీడబ్ల్యూ న్యూస్):** బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కొందరు వాడే కాదని అందరు వాడని భూపాలపల్లి శాసనసభ్యు గండ్ర సత్యనారాయణ రావు. హనుమకొండ లావణ్య పిల్లల ఆసుపత్రి వైద్యులు ఏకు నవీన్ ఆదివారం అన్నారు. లావణ్య పిల్లల ఆసుపత్రి వైద్యులు డాక్టర్ ఏకు నవీన్ వారి తండ్రి కీర్తిశేషులు ఏకు మల్లేష్ జ్ఞాపకార్థం టేకుమట్ల మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నూతన విగ్రహాన్ని భూపాలపల్లి శాసనసభ్యులు సత్యనారాయణ రావు. లావణ్య పిల్లల ఆసుపత్రి వైద్యులు ఏకు నవీన్ రిబ్బన్ కట్ చేసి విగ్రహావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తన చిన్న వయసులోనే అనేక ఆటుపోటులను ఎదుర్కొంటూ విద్యను అభ్యసించాడని, ఆయన ఆశయాలను ఆలోచనలను ప్రతి ఒక్కరు తూచా తప్పకుండా పాటించాలని వారు అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కల్పించిన రిజర్వేషన్లు భాగంగానే ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల ప్రజలు ఆయన ఆదర్శంగా తీసుకోవాలని. అంటరాని కులంలో పుట్టిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అత్యున్నత పదవులను అధిరోహించి ప్రపంచం గర్వించదగ్గ రాజ్యాంగాన్ని భారతదేశానికి అందించారని వారు కొనియాడారు. రాజ్యాంగంలో కల్పించిన ఆర్టికల్ 3 ద్వారా చిన్న రాష్ట్రాల విభజన ఏర్పడిందని అందులో భాగంగానే కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిందని భూపాలపల్లి శాసనసభ్యులు సత్యనారాయణ రావు పేర్కొన్నారు. డాక్టర్ ఏకు నవీన్ భారత రాజ్యాంగం ద్వారా కల్పించిన రిజర్వేషన్ వినియోగించుకుని డాక్టర్ గా ఎందరో పేద ప్రజలకు తమ సేవలు అందిస్తున్నారని, డాక్టర్ నవీన్ తన తండ్రి ఎక్కు మల్లేష్ జ్ఞాపకార్థం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేసి ఆవిష్కరించడం గర్వించదగ్గ విషయమని భూపాలపల్లి శాసనసభ్యులు సత్యనారాయణరావు అన్నారు. ఈ కార్యక్రమంలో టేకుమట్ల జడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి, సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్ అంబెడ్కర్ యువజన సంఘం జిల్లా సహాయ కార్యదర్శి మారేపల్లి కొమురయ్య,, బి ఎస్.పి మండల అధ్యక్షులు సంగి రవి ,టేకుమట్ల తాజా మాజీ సర్పంచ్ పొలాల సర్రోత్తం రెడ్డి, అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు అరకొండ రాజయ్య, అంబడుకు యువజన సంఘం జిల్లా మండల నాయకులు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వాణిజ్య పనుల శాఖలో నలుగురికి ఏసిటివో ప్రమోషన్లు



**హుజురాబాద్ ,జూన్30(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్ర వాణిజ్య పనుల శాఖ నాన్ గజిటెడ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ (హుజూరాబాద్) మాట్లాడుతూ నలుగురికి ఏసిటిఓ ప్రమోషన్లు ఇచ్చినందుకు రాష్ట్ర వాణిజ్య పనుల శాఖ కమిషనర్ డాక్టర్ శ్రీమతి శ్రీదేవితో పాటు సెక్రటరీ శ్రీమతి సునీత ఉప కమిషనర్ రవి వరంగల్, జాయింట్ కమిషనర్ వి.శ్రీనివాస్ రెడ్డి, తోపాటు అధికారులందరికీమహమ్మద్ముజాహిద్హుస్సేన్ కృతజ్ఞతలు తెలియజేశారు.

## అభివృద్ధి పనుల్లో నిర్లక్ష్యం వద్దు..

- వన మహోత్సవంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి







**హనుమకొండ ప్రతినిధి, జూన్ 30 (పిసిడబ్ల్యూ న్యూస్):** అభివృద్ధి కార్యక్రమాల్లో ఎలాంటి నిర్లక్ష్యం వహించిన అధికారులపై తగిన చర్యలు తీసుకుంటామని స్టేషన్ ఘ న్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. ఆదివారం రఘునాథపల్లి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన రఘునాథపల్లి మండల సర్వ సభ్య సమావేశానికి మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ.. మండలంలోని గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల్లో సంబంధిత అధికారులు చురుకుగా పనిచేయాలన్నారు. సమస్యల పరిష్కారానికి పకడ్బందీ చర్యలు తీసుకుంటామని, మండలంలోని మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తాం. ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రజలకు మెరుగైన సేవలందించాలి. పదవి కాలం ముగిసిందని ఎవరు నిరుత్సాహ పడకూడదు. గతంలో చేసి అభివృద్ధి పనులు దృష్టిలో పెట్టుకొని మన మంచితనం, మన నిజాయితీని గుర్తించిన ప్రజలు మనల్ని మళ్లీ గెలిపిస్తారు. పనిచేసే రాజకీయ నాయకుడికి పదవి విరమణ ఉండదని, రాబోయే రోజుల్లో రఘునాథ పల్లి మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాను. ప్రతి గ్రామానికి దేవాదుల ద్వారా సాగునీరు అందించే బాధ్యత నాది. నియోజకవర్గ ప్రజలకు విద్య వైద్యం అందించడమే నా లక్ష్యం. నేషనల్ హైవేలో రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు చేపడతాం. కష్టాల్లో ఉన్న పేదవారికి అండగా ఉండి, నా పూర్తి సహకారాన్ని అందిస్తాను. నియోజకవర్గ ప్రజలు పని కోసం ఎవరు అధికారులకు డబ్బులు ఇవ్వాల్సిన అవసరం లేదు. ఏవైనా ఇబ్బందులు ఉంటే నా దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీలు ఎంపీటీసీలు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఔట్సోర్సింగ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నాకు సన్మానం



**హనుమకొండ ప్రతినిధి, జూన్ 30 (పిసిడబ్ల్యూ న్యూస్):** హనుమకొండ లోని పబ్లిక్ గార్డెన్ లో ఉద్యోగుల సమస్యలపై మీటింగ్ లో పాల్గొన్న జాతీయ ఆరోగ్య మీషన్ కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ (ఏఐటీయూసీ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా ను జాతీయ ఆరోగ్య మిషన్ జిల్లా ఉద్యోగి పద్మ ఆధ్వర్యంలో ఘనంగా శాలువాతో సన్మానించి పుష్ప గుచ్చం అందజేశారు. జాతీయ ఆరోగ్య మిషన్ ఉద్యోగి పద్మ మాట్లాడుతూ.. ఎల్లప్పుడూ ఉద్యోగుల వెంటనే నేనున్నానని ధైర్యం ఇచ్చే మా ఆపన్న నేస్తం రామ రాజేష్ ఖన్నా అని, ఉద్యోగుల సమస్యల కొరకు నిత్యం తాపత్రియ ఒకే ఒక్క నాయకుడు ఉద్యోగుల అన్యాయం జరిగిందని ప్రభుత్వానికి దృష్టికి తీసుకెళ్తూ ముందుండి నడిపిస్తున్న అన్నకి చాలా అభినందనలు కృతజ్ఞతలు అని తెలియజేశారు. ఇటీవల 510 లో జీవోలో మాకు అన్యాయం జరిగిందని అనే విషయంపై వెంటనే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి మాకు న్యాయం చేయాలని వినతి పత్రాన్ని రామ రాజేష్ ఖన్నా కు పద్మ అందజేశారు. ఈ సందర్భంగా ఎన్ హెచ్ ఎం కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా మాట్లాడుతూ.. 510 జీవోలో 4000 మంది ఉద్యోగులకు అన్యాయం జరిగిందని అన్యాయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేసేలా ప్రయత్నం చేస్తానని ఉద్యోగులకు హామీ ఇచ్చారు. సి.హెచ్.అంజయ్య, సాంబయ్య , సి.హెచ్ నిర్మల, సి.హెచ్ మల్లేశం, మరి పెల్లి కవిత తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ (చంద్రన్న వర్గం) పార్టీకి రాజీనామా చేసిన జిల్లా కార్యదర్శి ఎస్. పుల్లన్న



**బయ్యారం,జూన్30(పిసిడబ్ల్యూ న్యూస్):** సిపిఐ ఎం ఎల్ న్యూడెమోక్రసీ (చంద్రన్న వర్గం) పార్టీలో మహబూబాబాద్ జిల్లా కార్యదర్శిగా బాధ్యతలు చూస్తున్న ఎస్.పుల్లన్న ఆదివారం ఆ పార్టీ జిల్లా కార్యదర్శి బాధ్యతలతో పాటు ఆ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అశోక్ పార్టీని నడుపుతున్న తీరును గమనించి తను ఎంత మాత్రం పార్టీని,ఉద్యమాన్ని ముందుకు తీసుకు వెల్ల లేరని నిర్ధారణకు వచ్చి ఆ పార్టీకి రాజీనామా చేయాలని నిర్ణయించు కున్నానని, చంద్రన్న,అశోక్ లు అనుసరిస్తున్న పద్ధతి విప్లవోద్యమానికి నష్టం వాటిల్లేలా ఉందని గ్రహించి చంద్రన్న,అశోక్లు విప్లవ ప్రయోజనాలను గుర్తించకుండా వ్యక్తిగత అజెండాతో ఉన్నారనిఈ దోరణి విప్లవోద్యమానికి నష్టం చేకూర్చుతుందని భావిస్తున్నానని ఫలితంగా తను యధావిధిగా సాధినేని వెంకటేశ్వరరావు నాయకత్వంలోని న్యూడెమోక్రసీ నిర్మాణంలో ఉండి పనిచేయాలని నిర్ణయించుకున్నానని విప్లవ శ్రేణులు,ప్రజలు ఈ విషయాలను అర్థం చేసుకోవాలని వారు కోరారు.

## పదవీ విరమణ పొందిన పోలీసు అధికారులను ఘనంగా సత్కరించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్



**భద్రాద్రి కొత్తగూడెం, జూన్ 30 (పీసీడబ్ల్యూ న్యూస్):** పోలీస్ శాఖలో విధులు నిర్వర్తిస్తూ పదవీ విరమణ పొందిన ఏఎస్ఐ గురునాదం మరియు ఏఆర్ఎస్సై అబ్బయ్య లను ఈ రోజు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ తన కార్యాలయంలో ఘనంగా సత్కరించారు.స్పెషల్ బ్రాంచ్ నందు ఏఎస్ఐగా విధులు నిర్వర్తిస్తున్న గురునాదం మరియు జిల్లా పోలీసు హెడ్ క్వార్టర్స్ నందు ఏఆర్ఎస్సైగా విధులు నిర్వర్తిస్తున్న అబ్బయ్య ఈ రోజుతో పోలీసు శాఖలో తమ సర్వీస్ ను ముగించుకొని పదవీ విరమణ పొందడం జరిగింది.గత 40సంవత్సరాలు గా క్రమశిక్షణతో పోలీస్ శాఖలో పనిచేస్తూ ప్రజలకు సేవలు అందించిన ఇద్దరు అధికారుల ను ఎస్పీ తెలిపారు ప్రత్యేకంగా అభినందించారు.పదవీ విరమణ అనంతరం ప్రభుత్వం నుంచి వారికి చెందాల్సిన అన్ని రకాల ప్రతి ఫలాలను త్వరిత గతిన అందేలా చర్యలు చేపట్టాలని జిల్లా పోలీస్ కార్యాలయ అధికారులకు సూచించారు.అనంతరం పదవీ విరమణ పొందిన పోలీసు అధికారుల కుటుంబ సభ్యులకు వివరాలను అడిగి తెలుసుకున్నారు.తమ శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా గడపాలని తెలిపారు.భవిష్యత్తులో ఏ విధమైన సహాయం కావాలన్నా వెంటనే తమను సంప్రదించాలని వారికి తెలియజేశారు.పదవీ విరమణ పొందిన ఇద్దరు అధికారులు పోలీసు శాఖలో తమ అనుభవాలను ఎస్పీ తో పంచుకున్నారు. అనంతరం జిల్లా పోలీసు శాఖలో వారు అందించిన సేవలకు గాను ఎస్పీ వారికి ప్రశంసా పత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎస్బి ఇన్స్పెక్టర్ నాగరాజు, వెల్ఫేర్ ఆర్ఐ కృష్ణారావు,జిల్లా పోలీసు అధికారుల సంఘం అధ్యక్షులు శ్రీనివాసరావు,ఎస్బి ఎస్సై శ్రీనివాసులు తదితరులు ఉన్నారు.

## నిర్వీర్యం ఐన రాజీవ్ గృహ కల్ప కాలనీ డెవలప్ మెంట్ అసోసియేషన్

- తిరిగి పునర్ నిర్మాణం కొరకు పిలుపు ఇచ్చిన పెద్దమనుషులు

**మేడ్చల్ - మల్కాజ్గిరి,జూన్ 30(పిసిడబ్ల్యూ న్యూస్):** మేడ్చల్ జిల్లా కీసర మండలం దమ్మాయి గూడ మున్సిపాలిటీలోని రాజీవ్ గృహ కల్ప కాలనిలో దాదాపు 15 సం క్రితం గ్రామ పంచాయతీ ఎన్నికలకు ముందు అర్ జి కె కాలనీ అభివృద్ధి కొరకు నూట నలభై ఒకటి బ్లాక్ ల్లో నుండి ఒక బ్లాక్ నుండి ఒకరు చొప్పున కలసి ఒక అసోసియేషన్ గా ఏర్పడి ఎన్నికల ద్వారా అసోసియేషన్ కమిటీ ని ఎన్నుకొని కాలని కి కొన్ని పనులు చేయడం జరిగింది. దీర్ఘాలికం నుండి ఆ కమిటీ నిర్వీర్యం ఐనది, ప్రస్తుతం కాలనీ పరిస్థితి చాలా ఆందోళన గా ఉన్నది, పట్టించుకొనే నాదులు లేరు సమస్యలు చాలా ఉన్నవి, ఎవరిని బాద్యులను చేయలేము, కాబట్టి మనమే గతం లో (రిజిస్ట్రేషన్) ఐ ఉన్న రాజీవ్ గృహ కల్ప కాలనీ డెవలప్ మెంట్ అసోసియేషన్ ను మళ్ళీ పునర్ నిర్మాణం చేసుకుందామని కాలనీ పెద్ద మనుషులు ఇచ్చిన పిలుపు మేరకు కాలనీ ప్రజలు స్వచ్చందంగా సుమారు 70 నుండి 80 మంది కుల, మాత లకు అతీతంగా ఒక్క వాట్సాప్ మెసేజ్ ను చదివి వచ్చారు. అంటే ఈ అర్ జి కె కాలానికి అసోసియేషన్ చాలా అవసరం అని ప్రజలు అంతర్గతంగా నిర్ణయం చేసుకున్నారు. ఈ సమావేశనికి హాజరు ఐన ప్రజలు తమ పేరు, బ్లక్, ప్లాట్, మరియు ఫోన్ నెంబర్ ను కూడ నమోదు చేసుకున్నారు. వచ్చిన ప్రజలు తమ తమ అబిప్రాయాలు వెల్లడించారు. ఈ సందర్భంగా పెద్దలు మాట్లాడుతూ పిలువగానే వచ్చిన అర్ జి కె కాలనీ ప్రజలకు ధన్యవాదములు తెలుపుతు గత కమిటీ తో సంప్రదించి వచ్చే ఆదివారం ఉదయం 9:30 కు మరల సమావేశం ఏర్పార్చుకొని సమిష్టి నిర్ణయం తో సంబంధిత అధికారులకు సమాచారం ఇచ్చి అర్ జి కె డెవలప్ మెంట్ అసోసియేషన్ కమిటీ ని ఎన్నుకొని కాలనీ సమస్యలను పరిష్కారం వైపు నడుద్దామన్నారు. అనంతరం కాలనీ వాసుల సమక్షంలో ముద్దసాని నరేష్ జన్మదినం ను పురస్కరించుకొని కేక్ కట్టింగ్ చేయడం జరిగినది.



# వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గోవుల సంరక్షణకు విరాళం అందజేత...



**సుల్తానాబాద్, జూన్30(పిసిడబ్ల్యూ న్యూస్):**సుల్తానాబాద్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గోవుల సంరక్షణ కోసంవిరాళం అందజేశారు.ఆదివారం సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని మార్కండేయ కాలనీ లోని శ్రీ ధర్మశాస్త్ర గోశాలకు విరాళం అందజేసి మరొసారి వాకర్స్ మానవత్వాన్ని నిరూపించుకున్నారు.మూగజీవాలైన గోమాతలు ఎండలో ఎండుతూ వర్షంలో తడుస్తున్నాయని వాటికి గోశాల నిర్వాహకులు రేకుల షెడ్డు నిర్మాణం చేపట్టారు. రేకుల షెడ్డు నిర్మా ణం లో భాగంగా తమవంతు సహకారంగా సుల్తానాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం వాకర్ ఆధ్వర్యంలో షెడ్డు నిర్మాణానికి వాకర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మంద శ్రీనివాస్ గౌడ్, మాజీ సర్పంచ్ డాక్టర్ ఐల రమేష్,చొప్పరి సుమన్ వాకర్స్ తో కలిసి పదివేల రూపాయల విరాళాన్ని గోషాల నిర్వాహకులకు అందజేశారు.ఈ సందర్భంగా గోశాల నిర్వాహకులు బండారి సూర్య వాకర్ అసోసియేషన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొమురవెల్లి భాస్కర్,సాదుల సుగుణాకర్, పల్ల సురేష్,కామని వెంకటేశం, శ్రీకాంత్,మల్లేశం,కొలిపాక రవి,ఉల్లంగుల శ్రీనివాస్, కొమరవెల్లి శ్రీనివాస్, కాశీం సుంకవేణు,రామచంద్రం,రామకృష్ణప్రశాంత్, నల్ల మధు సోడా శ్రీను, ప్రభాకర్,ఎల్లయ్య, సామల విద్యాసాగర్‌తోపాటు అధిక సంఖ్యలో వాకర్స్ పాల్గొన్నారు.

# విజయోత్సవ ర్యాలీ నిర్వహిస్తున్న మరిపెడ యువకులు


- క్రికెట్ అభిమానుల విజయోత్సవ ర్యాలీ



**మరిపెడ,జూన్30(పిసిడబ్ల్యూ న్యూస్):**భారత క్రికెట్ జట్టు టీ ట్వంటీ ప్రపంచ కప్ సాధించడంతో మరిపెడ యువకులు భారీగా సంబురాలు జరుపుకున్నారు.ఐసీసీ ట్రోఫీని సాధించాలనే పదమూడు సంవత్సరాల నిరీక్షణకు తెరదించుతూ భారత పురుషుల జట్టు శనివారం రాత్రి ఉత్కంఠ భరితంగా సాగిన ట్వంటీ ట్వంటీ ప్రపంచ కప్ ఫైనల్ మ్యాచ్ లో దక్షిణ ఆఫ్రికా జట్టుపై గెలవడంతో ఆదివారం మరిపెడ పట్టణంలో క్రికెట్ అభిమానుల,యువకులు బైకు ర్యాలీ నిర్వహించారు.మువ్వన్నెల జెండాలు చేబూని,జై భారత్ నినాదాలతో హొరెత్తిస్తూ పట్టణ వీధుల్లో భారీ ర్యాలీగా సాగారు. తమ అభిమాన క్రికెటర్లకు జేజేలు పలుకుతూ, బాణాసంచా కాల్చి,ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకొని సంబురాలు చేసుకున్నారు. క్రికెట్ లెజెండ్స్ విరాట్ కోహ్లీ,రోహిత్ శర్మ ల అద్భుత ఆటతీరుతో భారత జట్టు అద్భుత విజయం సాధించిందని,ఈ విజయం యువ క్రీడాకారులకు స్ఫూర్తిదాయకమైనదని అభిమానులు పేర్కొన్నారు.ఈ ర్యాలీలో ఉడుగుల రాజు,ఉప్పల సతీష్,రేఖ రమేష్, ఏడేల్లి శివ, పొదిల్ల శ్రీకాంత్,గంధసిరి వేణు,గుండగాని స్టాలిన్,పట్ల వంశీ, భరత్ ,సంపత్,నవీన్,గంధం వీరన్న,సందీప్,మహేష్,శేఖర్,తరుణ్,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# చెరువు బఫర్ జోన్‌లో స్మశాన వాటిక నిర్మాణం స్పష్టం చేసిన ఇరిగేషన్ డిఈ శ్రీనివాస్

**మేడ్చల్ - మల్కాజ్గిరి,జూన్ 30,(పిసిడబ్ల్యూ న్యూస్):**మేడ్చల్ జిల్లా దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలోని నాసిమ్ చెరువు బఫర్ జోన్ లో స్మశాన వాటిక నిర్మాణ పనులు చేపడుతున్నారని ఇరిగేషన్ డిఈ పి. శ్రీనివాస్ పేర్కొన్నారు. చెరువు ప్రాంగణంలో చేపడుతున్న నిర్మాణాలను కూల్చివేస్తామని స్పష్టం చేశారు. ఈ మేరకు కీసర మండల తహసిల్దార్, దమ్మాయిగూడ మున్సిపల్ కమిషనర్లకు లేఖ రాశారు. చెరువు ప్రాంగణంలో జరుగుతున్న నిర్మాణాలపై ఇరిగేషన్ అధికారులకు పలువురు ఫిర్యాదు చేయడంతో నీటిపారుదల శాఖ డిఈ శ్రీనివాస్, ఏఈ ప్రశాంత్, రెవెన్యూ ఇన్ స్పెక్టర్ కిషోర్ సంఘటన స్థలాన్ని సందర్శించి జిల్లా ఉన్నతాధికారులకు నివేదిక సమర్పించారు. ప్రస్తుతం స్మశాన వాటిక నిర్మిస్తున్న స్థలం పూర్తిగా బఫర్ జోన్ లోకి వస్తుందని పేర్కొన్నారు. ఈ మేరకు ఉత్తర్వుల కాపీలను దమ్మాయిగూడ మున్సిపల్ కమిషనర్, కీసర తహసిల్దార్, కీసర ఆర్డీవో, జిల్లా కలెక్టర్లకు సమర్పించినట్లు నీటిపారుదల శాఖ డిఈ శ్రీనివాస్ తెలిపారు. సుప్రీంకోర్టు నిబంధనల ప్రకారం చెరువు ప్రాంగణంలో ఎలాంటి అక్రమ నిర్మాణాలు చేపట్ట వద్దని సూచించారు. కీసర రెవెన్యూ, నీటి పారుదల శాఖ, పోలీసు శాఖ సంయుక్త ఆధ్వర్యంలో నాసిక్ చెరువులోని బఫర్ జోన్ లో చేపట్టిన స్మశాన వాటిక నిర్మాణాలను తొలగిస్తామని అన్నారు. బఫర్ జోన్, ఎఫ్ టీఎల్‌లో వేసిన నిర్మాణ వ్యర్థాలతో పూడ్చి వేస్తున్న విషయాన్ని వారు గమనించారు. చెరువు ప్రాంగణంలో నిర్మాణ వ్యర్థాలను తక్షణమే తొలగించాలని మున్సిపల్ కమిషనర్ ను కోరారు. ఇప్ప టికే నాసిన్ చెరువులో జరుగుతున్న అక్రమ స్మశాన వాటిక నిర్మాణ పనులను నిలిపివేయాలని జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి ఆదేశించిన విషయం విధితమే. చెరువు ప్రాంగణంలో జరుగుతున్న నిర్మాణ పనులను తక్షణమే నిలిపివేయాలని దమ్మాయిగూడ మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు.



# ఘనంగా అంతర్జాతీయ ఖోఖో దినోత్సవం వేడుకలు..





**సుల్తానాబాద్, జూన్ 30(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ గ్రామీణ క్రీడా ప్రాంగణంలోని ఖేలో ఇండియా ఖోఖో సెంటర్‌లో ఆదివారం అంతర్జాతీయ ఖో ఖో దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కేక్ ను జాతీయ సీనియర్ ఖో ఖో క్రీడాకారుడు బైరగోని రవీందర్ గౌడ్ కట్ చేసి క్రీడాకారులకు అంతర్జాతీయ ఖోఖో దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సుల్తానాబాద్ ఖోఖో క్రీడకు పుట్టినిల్లు అని ఉమ్మడి కరీంనగర్ జిల్లా కు అంతర్జాతీయ ఖ్యాతిని తీసుకొచ్చిన ఘనత సుల్తానాబాదే దక్కిందన్నారు. 2036 లో భారత్ ఆతిథ్యమివ్వనున్న ఒలంపిక్స్ లో ఖోఖో క్రీడకు చోటు దక్కడం గర్వకారణం అన్నారు. ఆయన కిలో ఇండియా ఖో ఖో సెంటర్ కోచ్, మాజీ భారత కోకో జట్టు క్రీడాకారుడు గెల్లు మధుకర్ యాదవ్ ను శాలువాతో ఘనంగా సత్కరించారు. క్రీడాకాలకు స్వీట్లు పంచి పంపినీ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకల్లో జాతీయ సీనియర్ ఖో ఖో క్రీడాకారులు సిలివేరి మహేందర్, ఎక్బాల్, ఫిజికల్ డైరెక్టర్ ప్రణయ్, గజబింకార్ పవన్ తో పాటు క్రీడాకారులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మా భూమిలో మీకు పనేంటి...?

- రెవెన్యూ అధికారులను ప్రశ్నించిన గుండెపూడి గ్రామస్తులు
- వెంటనే డంపింగ్ యార్డ్ పనులను నిలిపివేయాలి



**మరిపెడ, జూన్ 30 (పిసిడబ్ల్యూ న్యూస్):** మహబూబాద్ జిల్లా మరిపెడ మండలం గుండేపుడి గ్రామ శివారులో ఉన్నటువంటి డంపింగ్ యార్డ్ పరిధిలోని బంచరాయి 430 సర్వే నెంబర్ లో ఉన్నటువంటి భూమిలో రెవెన్యూ అధికారులు వచ్చి మరిపెడ మున్సిపాలిటీ కి సంబంధించిన డంపింగ్ యార్డ్ కొరకు పనులు మొదలుపెట్టడం జరిగింది విషయం తెలుసుకున్న గుండెపుడి గ్రామస్తులు అంత ఘటన ప్రదేశానికి చేరుకొని పనులు వెంటనే నిలిపివేయాలని రెవిన్యూ అధికారులను డిమాండ్ చేయడం జరిగింది మరిపెడ మున్సిపాలిటీకి సంబంధించిన భూములు చాలా ఉన్నాయి మీరు ఏదైనా కట్టాలి అనుకుంటే వాటి పరిధిలో కట్టండి అంతేకానీ మా గ్రామ పంచాయతీకి సంబంధించిన భూమిలో కడితే ఇక్కడి ప్రజలు చూస్తూ ఊరుకోరు అవసరమైతే ధర్నా చేయడానికి అయినా సిద్ధం అని గ్రామ ప్రజలు నాయకులు అంత ఆగ్రహం వ్యక్తం చేశారు వ్యర్థ పదార్థాలు అన్ని తీసుకువచ్చి ఇక్కడ డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయడం వల్ల చుట్టుపక్కల ఉన్న రైతులంతా కాలుష్యం రోగాల బారిన పడే అవకాశం ఉంది కాబట్టి ఇంకా వేరే ఇతర రైతులకి ప్రజలకి ఉపయోగపడే ఏదైనా సరే ఇక్కడ కట్టుకోవడానికి మాకు ఎలాంటి అభ్యంతరం లేదు అని అన్నారు కానీ రెవెన్యూ అధికారులు మాత్రం ఇక్కడ డంపింగ్ యార్డ్ కట్టడం లేదు బొందలు పూడ్చుడానికే వచ్చాం అని మాట మార్చి సాకులు చెబుతున్నారు అంటూ ప్రజలంతా ఆగ్రహంతో ప్రశ్నించడంతో పనులు నిలిపివేసి అక్కడినుండి వెళ్ళిపోయారు అనంతరం గ్రామస్తులు అంత కలిసి మరిపెడ లో ఉన్న రెవెన్యూ ఆఫీస్ కి వెళ్లి మా భూమిలో ఎలాంటి డంపింగ్ యార్డ్ కట్టడానికి మేము ఎట్టి పరిస్థితుల్లోనూ ఒప్పుకోము అంటూ రెవెన్యూ అధికారికి వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది దానికి రెవిన్యూ డిపార్ట్మెంట్ వారు కూడా సానుకూలంగా స్పందించాలి అని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు యువత ప్రజలు పాల్గొనడం జరిగింది.



# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**చిట్యాల, జూన్ 30 (పీసిడబ్ల్యూ న్యూస్):** మండల కేంద్రంలో ప్రభుత్వం ఉన్నత పాఠశాలలో 1995- 96 బ్యాచ్ కి చెందిన పదవ తరగతికి చెందిన పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం పాఠశాలలో కన్నుల పండుగ జరుపుకున్నారు 100 మంది విద్యార్థులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో ఎక్కడెక్కడో స్థిరపడి చదువుకున్న పూర్వ విద్యార్థులు 28 సంవత్సరాల తర్వాత చదివిన పాఠశాలలోనే కలుసుకొని చిన్ననాటి బాల్య స్మృతులను గుర్తు చేసుకున్నారు తమకు విద్యాబుద్ధులు నేర్పి చనిపోయిన ఉపాధ్యాయులకు విద్యార్థులకు రెండు నిమిషాలు మౌనం పాటించారు ఉపాధ్యాయులు రామ్ రెడ్డి రామ్మోహన్ బిక్షపతి ఐలయ్య సోమేశ్వర్ మురళి శ్యాంసుందర్ నాగరత్నం ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు వారి పాదాలను పాలతో కడిగి వారి గురుభక్తిని చాటుకున్నారు పూర్వ విద్యార్థులు ఉపాధ్యాయులను శాలువాతో కప్పి పూలమాలవేసి ఘనంగా సన్మానించారు గురువుల ఆశీస్సులు తీసుకొని జ్ఞాపికలను అందజేశారు.

# 1 జులై 2024 నుండి రాజధాని బస్సు చార్జీలతో గరుడ ప్లస్ సేవలు

**హనుమకొండ ప్రతినిధి, జూన్ 30 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ హనుమకొండ నుండి హైదరాబాద్ కు రాజధాని బస్సు చార్జీలతో రూ.370 గరుడ ప్లస్ సేవలను అందుబాటులో ఉంచేందుకు సిద్ధమవుతోంది. ఒకటి జులై 2024 నుండి, 30 సెప్టెంబర్ 2024 వరకు ప్రయాణికులు రూ.370 రూపాయల చార్జీతో గరుడ ప్లస్ బస్సులో ప్రయాణించవచ్చు.ప్రయాణికులకు ఇట్టి సువర్ణావకాశాన్ని ప్రయాణికులు వినియోగించుకోగలరని డిపో మేనేజర్ వంగల మోహన్ రావు ఒక ప్రకటనలో కోరారు. ఒకటి జులై 2024 నుండి, 30 సెప్టెంబర్ 2024 వరకు రాజధాని బస్సు చార్జీలతో రూ.370 గరుడ ప్లస్ సేవలు ప్రారంభమవుతున్నాయి. ఈ సేవలు ప్రయాణికులకు సహజ, సులభ వికల్పాలను అందిస్తాయని డిపో మేనేజర్ కోరారు.


# అసెంబ్లీలో పెరిగిన కాంగ్రెస్ బలం..



**హైదరాబాద్,జూన్ 30 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ అసెంబ్లీలో కాంగ్రెస్ బలం 71సీట్లకు చేరింది. తాజాగా చేవెళ్ల బీఆర్ఎస్ ఎమ్మెల్యే కాలె యాదయ్య కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు.కాంగ్రెస్ నుంచి మొత్తం ఆరుగురు ఎమ్మెల్యేలు హస్తం పార్టీలో చేరినట్లయింది. దీంతో సభలో కాంగ్రెస్కు 71 మంది ఎమ్మెల్యేల బలం చేకూరింది. బీఆర్ఎస్ సీట్ల సంఖ్య 32కు పడిపోయింది. కాగా ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ 64, బీఆర్ఎస్ 39, బీజేపీ 8, ఎమ్ఐఎమ్ 7, సీపీఐ 1 సీటు గెలిచాయి.

# నేడు కవిత బెయిల్ పిటిషన్ పై తీర్పు..

**హైదరాబాద్,జూన్ 30 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఢిల్లీ లిక్కర్ పాలసీ వ్యవహారంలో నిందితురాలిగా ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత బెయిల్ పిటిషన్పై నేడు ఢిల్లీ హైకోర్టు తీర్పు వెలువరించనుంది. జస్టిస్ స్వర్ణ కాంత శర్మతో కూడిన ధర్మాసనం ముందు ఇరుపక్షాల న్యాయవాదులు తమ వాదనలు వినిపించనున్నారు. కాగా ఈ కేసులో కవితను మార్చి 15న ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ అరెస్టు చేయగా ఆమె తిహార్ జైలులో ఉన్నారు.





## మత్తు మత్తుగా అమ్మడి చూపులు..

బాలీవుడ్ లో గ్లామర్ ఇమేజ్ తెచ్చుకున్న మృణాల్ ఠాకూర్ తెలుగులో సీతారామంతో ఎంట్రీ ఇచ్చి క్లాస్ ఇమేజ్ తెచ్చుకుంది. హను రాఘవపుడి డైరెక్షన్ లో తెరకెక్కిన ఈ సినిమా చూసిన వారంతా మృణాల్ మాయలో పడిపోయారు.సీతారామం తర్వాత నానితో హాయ్ నాన్న సినిమా చేసిన మృణాల్ ఆ సినిమాతో కూడా ఆకట్టుకుంది. ఇచ్చిన పాత్రకు తన అభినయంతో మెప్పిస్తూ వస్తున్న అమ్మడు అదరగొట్టేస్తుంది. ఐతే సౌత్ లో తనకు వచ్చిన ఈ ఇమేజ్ ని మార్చాలని చూస్తుంది మృణాల్ ఠాకూర్.బాలీవుడ్ లో తనని లవ్ స్టోరీస్ లో తీసుకోవట్లేదని ఫీల్ అవుతున్న మృణాల్ ఇక్కడ మాత్రం తనలో కూడా గ్లామర్ యాంగిల్ ఉంది అది వాడుకోండని హింట్స్ ఇస్తుంది. అంతేకాదు ఏదైనా ఈవెంట్ లేదా ఫోటో షూట్ లో ఐతే అమ్మడు గ్లామర్ షోతో రెచ్చిపోతుంది. మృణాల్ ఠాకూర్ గ్లామర్ షో గురించి ఎంత చెప్పినా తక్కువే. అమ్మడు చేస్తున్న ఈ స్కిన్ షో వల్ల కుర్రాళ్లని తెగ డిస్టబ్ అవుతున్నారు.లేటెస్ట్ గా అమ్మడు ఫేస్ మ్యాగజైన్ కోసం అదిరిపోయే ఫోటో షూట్ చేసింది. అమ్మడికి ఉన్న క్లాస్ ఇమేజ్ కి ఆమె చేస్తున్న ఈ షోకి అసలేమాత్రం సంబంధం లేదు. పరువాల విందే కాదు కేవల కళ్లతోనే మత్తెక్కించేస్తుంది మృణాల్ ఠాకూర్. తెలుగులో తనకు ఉన్న ఈ ఇమేజ్ ని మార్చి కొత్తగా గ్లామర్ ఇమేజ్ తెచ్చుకునే ప్రయత్నాల్లో రెచ్చిపోతుంది మృణాల్. తెలుగులో 3 సినిమాలు చేయగా 2 హిట్లు కొట్టిన మృణాల్ ప్రస్తుతం తన తర్వాత సినిమా సైన్ చేయలేదు. హిందీలో మాత్రం అవకాశాలతో దూసుకెళ్తుంది మృణాల్. సౌత్ నార్త్ అనే తేడా లేకుండా అదరగొడుతున్న మృణాల్ అక్కడ ఇక్కడ మంచి నటిగా గుర్తింపు తెచ్చుకుంటూనే మరోపక్క గ్లామర్ ఇమేజ్ కోసం ట్రై చేస్తుంది. కచ్చితంగా మృణాల్ ఠాకూర్ కెరీర్ కొన్నాళ్లు ఇదే రేంజ్ లో దూసుకెళ్తుందని చెప్పొచ్చు.





## ఖుషీ స్వెట్టర్ కోరిక.. చీరలో వేదిక.. కోర్టులో రెజీనా

స్వెట్టర్ వేసుకునే వాతావరణం కోసం ఎదురు చూస్తున్నా అంటోంది ఖుషీకపూర్ జీవితమనే కోర్టులో కచ్చితమైన అడుగు వేయడం మరింత ఇష్టమని కొత్త స్టిల్స్ పంచుకుంది రెజీనామీ ఫేవరెట్ ఫొటో ఏది? అంటూ చీరకట్టులో హెయలొలికిస్తూ దర్శనమిచ్చింది వేదికవరల్డ్‌కప్ గెలిచిన తర్వాత వచ్చిన గ్లో ఇది అంటూ చిరునవ్వులు చిందిస్తోంది వర్ష బొల్లమ్మ.. ఇలా సామాజిక మాధ్యమాల వేదికగా సినీతారలు పంచుకున్న ఆసక్తికర అప్‌డేట్స్ మీకోసం..ఆషికా రంగనాథ్

## బాల నటిగా.. మోడల్‌గా.. సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్‌గా..

అనుష్కా సేన్.. టీవీ.. సినిమా.. ఓటీటీ స్క్రీన్స్‌కి న్యూ ఫేస్ కాదు.. గ్లామర్ ఫీల్డ్‌కి న్యూ నేమ్ కాదు. ఆ ఫేమ్ కూడా ఆమెకు కొత్త కాదు. బాల నటిగా..మోడల్‌గా.. సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్‌గా చిన్న వయసులోనే ఎంతో ఘనతను సాధించేసింది.అనుష్కా పుట్టింది రాంచీ (జార?ండ్)లో. పెరిగింది ముంబైలో. నాన్న.. అనిర్వాణ్ సేన్, బయోమెడికల్ ఇంజినీరింగ్ ప్రొఫెసర్. అమ్మ.. రాజ్‌రూపా సేన్, గృహిణి. కూతురి ఉన్నతి వెనుకున్నది ఆ ఇద్దరే! అనుష్కా ప్రస్తుతం.. సినిమాటోగ్రఫీలో డిగ్రీ చదువుతోంది.చైల్డ్ ఆర్టిస్ట్‌గా జీటీవీ ‘యహా మై ఘర్ ఘర్ ఖేలీ’ అనే సీరియల్‌తో పరిచయం అయింది. ‘దేవోంకా దేవ్ మహాదేవ్’లో బాల పార్వతి, ‘బాల్ వీర్’లో మెహెర్ పాత్రతో పాపులర్ అయింది. తర్వాత క్రికెటర్ ధోనీతో కలసి చేసిన ఒక కమర్షియల్ యాడ్‌తో మరింత ఫేమస్ అయింది. అంతేకాదు ఆ యాడ్‌తో ధోనీకి ఆమెకూ మధ్య చిక్కీ అండ్ చాచూ (చిక్కీ అండ్ బాబాయ్)గా అనుబంధమూ బలపడింది.చైల్డ్ ఆర్టిస్ట్‌గానే అనుష్కా ‘క్రేజీ కుక్కడ్ ఫ్యామిలీ’తో బాలీవుడ్‌లోకి ఎంటర్ అయింది. దాని తర్వాత కొంత గ్యాప్ తీసుకుని చదువు మీద శ్రద్ధ పెట్టింది. 2018లో ‘ఇంటర్నెట్ వాలా లవ్’తో మళ్లీ బుల్లితెర మీద కనిపించసాగింది. యంగ్ ఆర్టిస్ట్‌గా అనుష్కాకు కీర్తి సంపాదించిపెట్టిన సీరియల్ ‘ఝాన్సీ కీ రాణీ’. అందులో ఆమెది టైటిల్ రోల్! ‘లిహాఫ్ .. ద క్విల్ట్’ అనే సినిమాలో అనుష్కా సేన్ యుక్తవయసు ఇస్మత్ చుగ్తాయ్‌గా నటించింది. అది ఆమెకు మంచి నటిగా గుర్తింపునిచ్చింది.ఓ వైపు సీరియళ్లు, సినిమాలు చేస్తూనే ఇంకో వైపు వీడియో ఆల్బమ్స్‌లోనూ తన అభినయ కళను చాటసాగింది. ఇటు ఓటీటీ అవకాశాలూ వరుసకట్టాయి. అలా ‘క్రాష్’, ‘స్వాంగ్’ సిరీస్‌లలో నటించింది. తాజాగా ‘దిల్ దోస్తీ డైలమా’లోనూ ప్రధాన భూమిక పోషించింది. అందులోని ఆమె నటన అభిమానులవే కాదు విమర్శకుల ప్రశంసలూ అందుకుంటోంది. ఈ సిరీస్ అమెజాన్ ప్రైమ్ వీడియోస్‌లో స్ట్రీమ్ అవుతోంది.అనుష్కా సినిమాలు, సీరియళ్లు, సిరీస్‌లకే



కాదు సోషల్ మీడియా పోస్ట్‌లకూ వీర ఫ్యాన్ ఫాలోయింగ్ ఉంది. లక్షల్లో సబ్‌స్క్రైబర్స్, కోట్లలో ఫాలోవర్స్‌తో చిన్నవయసులోనే సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్‌గా మారింది. ఈ పాపులారిటే ఆమెకు కొరియన్ సినిమా చాన్స్‌నూ తెచ్చిపెట్టింది. అలా అనుష్కా ఇప్పుడు గ్లోబల్ స్టార్ అయిపోయింది.కొరియన్ డ్రామాస్ అంటే కళ్లింత చేసుకుంటా. అలాంటి నాకు కొరియన్ మూవీలో చాన్స్ వచ్చిందని తెలియగానే క్లౌడ్ 9లో తేలిపోయా! ఇదంతా నా అభిమానుల బ్లెస్సింగ్స్ వల్లే పాజిబుల్ అయిందని నమ్ముతా! ఫ్యాన్సే నా సైన్యం! సోషల్ మీడియాలో వాళ్లతో ఇంటరాక్ట్ అయినప్పుడల్లా పాజిటివ్ ఎనర్జీతో చార్జ్ అవుతాను. కాన్ఫిడెంట్‌గా ఫీలవుతాను! – అనుష్కా సేన్

## మోక్షజ్ఞ విషయంలో బాలయ్యకు చుక్కలు చూపిస్తున్న కూతుళ్లు..



ఎస్ ప్రస్తుతం ఇదే న్యూస్ వైరల్‌గా మారింది. బాలకృష్ణకు తన ఇద్దరు కూతుళ్లు బ్రహ్మణి, తేజస్విని చుక్కలు చూపిస్తున్నారు అంటూ.. వాటికి కారణం కొడుకు మోక్షజ్ఞనే అంటూ వార్తలు వైరల్ అవుతున్నాయి.ఇంతకీ అసలు ఈ గొడవలకు కారణం ఏంటో ఒకసారి చూద్దాం. నందమూరి నటసింహం బాలయ్యకు ముగ్గురు పిల్లలన్న సంగతి తెలిసిందే. ఇద్దరు కూతుళ్లు, ఒక అబ్బాయి. నందమూరి ఫ్యామిలీ సిద్ధాంతం ప్రకారం అమ్మాయిలు సినీ ఇండస్ట్రీకి దూరంగా ఉంటారు. అలా ఎన్టీఆర్ కూతుళ్లు, మనవరాలు ఇప్పటివరకు ఇండస్ట్రీలోకి అడుగుపెట్టలేదు. కనీసం నిర్మాణం, దర్శకత్వం వైపు కూడా వారు రాకపోవడం ఎన్టీఆర్ కుమారులు మనవళ్లు మాత్రమే హీరోలు, నిర్మాతలుగా రాణిస్తున్నారు. అయితే ప్రస్తుతం తరం మారడంతో.. ఆలోచన విధానాన్ని కూడా మార్చారు.. అమ్మాయిలు అన్ని రంగాల్లో దూసుకెళ్తున్నారు. టాలీవుడ్ హీరోల కూతుళ్లు హీరోయిన్స్ కావడం మనం ఇప్పటికే చూస్తున్నాం.



## ప్రభాస్ సినిమాలో ఆఫర్ వచ్చినా రిజెక్ట్ చేసిన శ్రీముఖి..

యస్.. ప్రజెంట్ ఇదే న్యూస్ బాగా ట్రెండ్ అవుతుంది. సాధారణంగా ఏ బ్యూటీ అయినా సరే ప్రభాస్ లాంటి పాన్ ఇండియా స్టార్ సినిమాలో అవకాశం వస్తే మిస్ చేసుకోదు.అది అందరికీ తెలిసిందే . అయితే శ్రీముఖి మాత్రం మేకర్స్ అడిగినా కూడా ప్రభాస్ సినిమాలో నటించను అని తెగేసి చెప్పేసిందట. ఆ సినిమా మరేదో కాదు మిస్టర్ పర్ఫెక్ట్ . ఎస్ ఈ సినిమాలో ప్రభాస్ కి సిస్టర్ క్యారెక్టర్ లో శ్రీముఖిని అప్రోచ్ అయ్యారట మేకర్స్ .ప్రభాస్ లాంటి డార్లింగ్ హీరోకి సిస్టర్ గానా చచ్చిన చేయను అంటూ సినిమా రిజెక్ట్ చేసిందట . అప్పట్లో ఈ న్యూస్ బాగా సంచలనంగా మారింది . అంతేకాదు పలు సందర్భాలలో శ్రీముఖినే స్వయంగా ప్రభాస్ కి వీరాభిమానిని అనే విషయాన్ని ఒప్పుకుంది. యాంకర్ గా కెరియర్ స్టార్ట్ చేసిన శ్రీముఖి పలు సినిమాల్లో కూడా నటించింది . కొందరు హీరోలకి సిస్టర్ రోల్ లో కూడా నటించి మెప్పించింది .బోల్డ్ హీరోయిన్గా కూడా పాత్రలు చేసింది.కానీ శ్రీముఖి వెండితెరపై కన్నా బుల్లితెర పైన సక్సెస్ అయింది . ప్రెసెంట్ టాప్ యాంకర్ గా తన హవాను కొనసాగిస్తుంది. అందం విషయంలో శ్రీముఖి పాన్ ఇండియా హీరోయిన్స్ కే మించిపోతుంది. అంతేకాదు.. చాలా చాలా టాలెంటెడ్.. ఈ అమ్మాయి గురించి ఎంత చెప్పుకున్నా కూడా తక్కువే. అంతటి ఫ్యాన్ ఫాలోయింగ్ ఉన్న వ్యక్తి..!

